# రాష్ట్ర వ్యవసాయ యాజమాన్య
# మరియు
# విస్తరణ శిక్షణా సంస్థ
## (SAMETI)





# రాష్ట్ర వ్యవసాయ యాజమాన్య మరియు విస్తరణ శిక్షణా సంస్థ (సమేతి)

## ఉపోద్ఘాతం

"రాష్ట్ర వ్యవసాయ యాజమాన్య మరియు విస్తరణ శిక్షణా సంస్థ" (సమేతి) స్వయం ప్రతి పత్తిగల సంస్థ. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక మరియు యితర అనుబంధ శాఖల క్షేత్రస్థాయి, మధ్యస్థాయి అధికారులతోపాటు, 'ఆత్మ' అమలు చేస్తున్న జిల్లాలలో గల అధికారులకు కూడ "విస్తరణ సంస్కరణలు" క్రింద వారి శిక్షణావసరాలు మరియు మానవ వనరుల అభివృద్ధికి ఈ సంస్థ దోహదపడుతుంది. ఈ సంస్థ సాధారణ మరియు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌ల యాజమాన్యంలో నడపబడుతుంది. ఈ సంస్థ డైరెక్టరు అధ్యక్షతన సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు, ఇతర సహాయక సిబ్బందితో నడుపబడుతుంది.

## ముఖ్యోద్దేశ్యాలు మరియు లక్ష్యాలు

- వ్యవసాయ మరియు యితర అనుబంధశాఖల విస్తరణ అధికారులకు, విస్తరణ మరియు యాజమాన్యంలో శిక్షణ ఇవ్వడం.
- రాష్ట్ర విశ్వవిద్యాలయాలు మరియు అనుబంధశాఖల మధ్య, సరియైన సంబంధాలు కల్పించడం
- వ్యవసాయ విస్తరణ, యాజమాన్య వ్యవస్థలు మరియు అవరోధాలను అన్ని స్థాయిల్లోను అధ్యయనం

## సమేతిలో యివ్వబడే వివిధ శిక్షణా కార్యక్రమాలు

**1. సాంకేతిక మరియు యాజమాన్య శిక్షణా కార్యక్రమాలు**

**2. వేరే ప్రదేశాల్లో జరిపే శిక్షణా కార్యక్రమాలు**

**3. రాష్ట్ర కమిషనరేట్‌వారి శిక్షణా కార్యక్రమాలు**

## 2018-19 కార్యాచరణ ప్రణాళిక

క్షేత్ర స్థాయి సిబ్బంది అవసరాల మేరకు, శిక్షణా కార్యక్రమములకు హాజరైన అధికారులు, రైతు శిక్షణా కేంద్ర సిబ్బంది మరియు శిక్షణ నిచ్చే సిబ్బంది సూచనల మేరకు 2018-19 సం॥నకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడినది.

2018-19 వార్షిక క్యాలెండర్ నందు, సేంద్రీయ వ్యవసాయ మరియు సమగ్ర పంట యాజమాన్యం మొదలగు సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు మరియు మృదు నైపుణ్యాలు, భావ వ్యక్తీకరణా నైపుణ్యాలు మరియు కార్యాలయాల పరిపాలన మొదలగు యాజమాన్య శిక్షణా కార్యక్రమాలు పొందుపరచబడినవి.

ప్రతీ జిల్లా నుంచి పైన తెలిపిన ప్రతీ శిక్షణా కార్యక్రమాలకు ఇద్దరు అధికారుల హజరు కావాలి అని నిర్ణయించడమైనది. మొత్తం 12 సాంకేతిక శిక్షణా కార్యక్రమాలకు 312 మంది వ్యవసాయ అధికారులు హాజరవుతారు. అదే విధంగా 12 యాజమాన్యం శిక్షణా కార్యక్రమాలకు 312 మంది వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు హాజరు అవుతారు. ఈ శిక్షణ కార్యక్రమాలకు (24 శిక్షణా కార్యక్రమాలకు) **రూ. 57,80, 800/- (యాభై ఏడు లక్షల ఎనభైవేల ఎనిమిది వందలు మాత్రమే) కేటాయించడమైనది.**



## సమర్థవంతమైన కేంద్రంగా సమేటి

సమేటి నందు వ్యవసాయ శాఖ సిబ్బందికి ఉత్పాదకత నాణ్యత నియంత్రణ మరియు పంటల యాజమాన్య పద్ధతులపై శిక్షణ ఇచ్చుటయే కాక, ఐ.సి.టి, ఆన్‌లైన్ సాయిల్ హెల్త్‌కార్డు పద్ధతి, ఇ- అగ్రిల్యాబ్స్, ఇ- గవర్నెన్స్ మరియు విత్తనాలు, పురుగు మందులు మరియు ఎరువుల నియంత్రణ మొదలగు విషయములపైన శిక్షణ ఇస్తుంది. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ సంస్థలైన MANAGE, EEI, IIR, IIMR, NIRD, NAARM etc. లతో అనుసంధానం కుదుర్చుకొని వ్యవసాయ శాఖను బలోపేతం చేసే సమర్థవంతమైన కేంద్రంగా ఎదిగినది.

పిజి డిప్లొమా (పిజిడిఎఇఎం) MANAGE ద్వారా ఈ కోర్సు ప్రారంభించబడినది. ఈ కోర్సు నిర్వహణలో భారత ప్రభుత్వ సహకారం కలదు. ఆత్మ పథకం క్రింద ప్రారంభించబడిన వ్యవసాయ విస్తరణ నిర్వహణలో పి జి డిప్లొమా కోర్సు కొరకు సమేటిని విద్యా కేంద్రముగా గుర్తించడమైనది. 2007 సం॥లో ఈ కోర్సు ప్రథమంగా మేనేజ్, హైదరాబాద్ ద్వారా ప్రారంభించడం జరిగింది.

### ముఖ్య ఉద్దేశాలు

- విస్తరణాధికారుల సాంకేతికత మరియు యాజమాన్య అంశాలలో పోటీతత్వాన్ని పెంచుట.
- వ్యవసాయ విస్తరణ రంగంలో గల నూతన విషయాల మీద విస్తరణాధికారులలో అవగాహనను పెంపొందించుట.
- స్వయంగా పాల్గొని భాగస్వామ్య నిర్ణయాలు తీసుకునేలా, విస్తరణాధికారులకు నూతన సాంకేతిక పద్ధతుల్ని మరియు పనిముట్లను సమకూర్చుట.
- వ్యవసాయ ఉత్పత్తుల విలువ శృంఖలాలు పెంపొందించుటకై, వివిధ విస్తరణ నమూనాలను అభివృద్ధి పరచుట. 2007-2008 నుండి 2016-17 వరకు (ఈ కోర్సు) లో 1092 మందిని చేరగా, అందులో 696 మంది విజయవంతంగా కోర్సును పూర్తి చేసినారు. వారికి అర్హతతో కూడిన ధృవ పత్రాలు అందజేయడం జరిగింది.

2017-18కి గాను వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు మొత్తం కలిపి 70 మంది అభ్యర్థులు ఈ కోర్సును పూర్తి చేసియున్నారు. అదేవిధముగా 2018-19 సంవత్సరానికి గాను అర్హులైన 98 మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులను తీసుకోవడం జరిగింది.

## ఇన్‌పుట్ డీలర్లకు డిప్లొమా కార్యక్రమం (దేశి)

సమేటి ద్వారా రాష్ట్రంలోని ఇన్‌పుట్ డీలర్లకు వ్యవసాయ విస్తరణ సేవలలో ఒక సంవత్సరం డిప్లొమా కోర్సు మేనేజ్, హైదరాబాదు వారు నిర్వహిస్తున్నారు. ఈ కోర్సుకు అయ్యే మొత్తం ఖర్చు రూ. 20,000/- కాగా దానిలో డీలరు రూ.10,000/- భరించవలసి ఉంటుంది. మిగిలిన రూ.10,000/- కేంద్ర వ్యవసాయశాఖ మేనేజ్ సంస్థ ద్వారా అందించబడుతుంది. ఈ కోర్సు నిర్వహించుటకు రాష్ట్ర స్థాయిలో మేనేజ్ నోడల్ వ్యవస్థ కాగా జిల్లా స్థాయిలో పీడీ ఆత్మ నిర్వహకులుగా ఉన్నారు. ప్రతీ బ్యాచ్‌కి 40 నుంచి 50 మంది ఇన్‌పుట్ డీలర్లను చేర్చుకోవడం జరుగుతుంది.

అదే విధంగా మొత్తం ఫీజును (రూ. 20,000/-) ఇన్‌పుట్ డీలర్లు భరించిన యెడల సొంత ఖర్చుల (Self finance) క్రింద ఈ శిక్షణను ఇవ్వడం జరుగుతుంది. 2015-16, 2016-17కు గాను ఈ కార్యక్రమం క్రింద "9" బ్యాచ్‌లకు నిర్వహించడం జరిగింది. (ప్రకాశం, గుంటూరు, చిత్తూరు, పశ్చిమ గోదావరి, కర్నూలు (2), ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు

(2) మరియు అనంతపురము జిల్లాలో) పి.జి.డి.ఎ.ఇ.ఎం. ఒక సంవత్సరం కోర్సు సమేతి ఈ పి.జి డిప్లొమా కోర్సుకు దూర విద్యా కేంద్రంగా వ్యవహరిస్తోంది. సమేతి ఈ కోర్సుకు సంబంధించి తరగతులు నిర్వహణ మరియు పరీక్షలను నిర్వహిస్తోంది.

ఈ కార్యక్రమం క్రింద 2017-18 సం॥నికి 13 జిల్లాలు / 19 బ్యాచ్‌లను ఎన్నుకోవడం జరిగింది. అందులో 12 బ్యాచ్‌లు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ క్రింద మరియు 7 బ్యాచ్‌లను సొంత ఖర్చుల క్రింద (Self finance) నిర్వహించబడం జరుగుతుంది. 2018-19 సంవత్సరంనకు మేనేజ్ వారి ఆదేశాల ప్రకారం అమలు చేయడం జరుగుతుంది.

## గ్రామీణ యువతకు ఏదైనా నైపుణ్యతలో శిక్షణా కార్యక్రమం (Skill Training for Rural Youth - STRY )

ఈ కార్యక్రమంను మేనేజ్, హైదరాబాదు వారు సమేతి ద్వారా రాష్ట్రంలోని గ్రామీణ యువతకు ఏదైనా కార్యక్రమంలో నైపుణ్యత మీద శిక్షణ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కోర్సుకు జిల్లా స్థాయిలో పిడి, ఆత్మ నిర్వాహకులుగా ఉన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఒక కొత్త కార్యక్రమం. దీని యొక్క ముఖ్య ఉద్దేశం వ్యవసాయ మరియు అనుబంధ శాఖలలో ఏదైనా వృత్తి పరమైన నైపుణ్యత కలిగిన పని యందు శిక్షణ ఇచ్చి, వారికి స్వయం ఉపాధి కల్పించడం. అది గ్రామీణ యువత స్వయం ఉపాధికి ఉపయోగపడుతుంది. 2017-18 సం॥నికి గాను ఆంధ్రప్రదేశ్‌లో 32 కార్యక్రమాల ద్వారా 480 మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది.

2018-19 సంవత్సరంనకు గ్రామీణ యువతకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను మేనేజ్ వారి ఆదేశాల ప్రకారం అమలు చేయటం జరుగుతుంది.

### 2018-19 సం॥కు ప్రతిపాదించబడిన సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు

| క్ర.సం. | కార్యక్రమం పేరు | కాలవ్యవధి |
|---|---|---|
| 1. | బిందుసేద్యం ద్వారా పంటలలో నీటి యాజమాన్యం | 3 రోజులు |
| 2. | ప్రధాన పంటలలో సమగ్ర పంట యాజమాన్యం | 3 రోజులు |
| 3. | ఉత్పాదకతల (ఇన్‌పూట్స్) నాణ్యత నియంత్రణ | 3 రోజులు |
| 4. | జన్యుమార్పిడి పంటలు- లాభాలు మరియు నష్టాలు | 3 రోజులు |
| 5. | లాభసాటి వ్యవసాయంలో, వ్యవసాయ యాంత్రీకరణ ప్రాధాన్యత | 3 రోజులు |
| 6. | కోతల అనంతరం వాడు సాంకేతిక మరియు వ్యవసాయ ఉత్పత్తుల విలువలను పెంచుట | 3 రోజులు |
| 7. | వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటలను వేసే విధానమును అవలంబించుట | 3 రోజులు |
| 8. | సుస్థిర వ్యవసాయంనకు మార్కెట్ సమాచారము | 3 రోజులు |
| 9. | వర్షాధారిత వ్యవసాయంనకు పంట ఉత్పత్తి సాంకేతికత | 3 రోజులు |
| 10. | మృత్తిక (సాయిల్) ఆరోగ్య సంరక్షణ | 3 రోజులు |
| 11. | మెట్ట సేద్యంలో యాజమాన్య పద్దతులు | 3 రోజులు |
| 12. | సేంద్రియ వ్యవసాయాభివృద్ధికి అవసరమైన విస్తరణా విధానాలు | 3 రోజులు |

## 2018-19 సం॥కు ప్రతిపాదించబడిన యాజమాన్య శిక్షణా కార్యక్రమాలు

| క్ర.సం | కార్యక్రమం పేరు | కాలవ్యవధి |
|---|---|---|
| 1. | విస్తరణ అధికారులకు పనిచేయుటలో విలువల పెంపుదల | 3 రోజులు |
| 2. | ఇ- విస్తరణ నైపుణ్యత ద్వారా మెరుగైన యాజమాన్య నిర్వహణ | 3 రోజులు |
| 3. | కార్యాలయ నిర్వహణ మరియు అకౌంట్స్ | 3 రోజులు |
| 4. | మృదువైన నైపుణ్యముల ద్వారా వ్యక్తిత్వ వికాసం | 3 రోజులు |
| 5. | విస్తరణ సిబ్బందికి నిర్వహణ నైపుణ్యతల పెంపుదల | 3 రోజులు |
| 6. | సర్వీసులకు సంబంధించిన విషయాలు మరియు ఆడిట్ | 3 రోజులు |
| 7. | విస్తరణ అధికారులకు భావ వ్యక్తీకరణ వివాద రహిత యాజమాన్య నైపుణ్యతల పెంపుదల | 3 రోజులు |
| 8. | క్షేత్రస్థాయి సిబ్బందికి భావ వ్యక్తీకరణ, నివేదికలు తయారు చేయు నైపుణ్యాల పెంపుదల | 3 రోజులు |
| 9. | వ్యవసాయ అభివృద్ధిలో వేగవంతమైన సమాచార వ్యాప్తికి ఐసిటి యొక్క ప్రాముఖ్యత | 3 రోజులు |
| 10. | జండర్ నిధులు, మహిళలను వ్యవసాయ మరియు అనుబంధ శాఖలలో ప్రధాన స్రవంతిలోనికి తీసుకొని వచ్చుట | 3 రోజులు |
| 11. | నాయకత్వం మరియు జట్టు నిర్మాణం ద్వారా మెరుగైన విస్తరణ మెళకువలు | 3 రోజులు |
| 12. | విస్తరణ సిబ్బందికి సమయ మరియు మానసిక ఒత్తిడి పాలనలో మెళకువలు | 3 రోజులు |

### బడ్జెట్

| | | |
|---|---|---|
| సాంకేతిక శిక్షణా కార్యక్రమాలకు కేటాయించిన నిధులు | : | రూ. 39.808 లక్షలు |
| యాజమాన్య శిక్షణా కార్యక్రమాలకు కేటాయించిన నిధులు | : | రూ. 18.000 లక్షలు |
| మొత్తం | : | రూ. 57.808 లక్షలు |